# చెట్టు ప్రశ్న

మనము దీనిని ఎవరికి ఇస్తాము? నా చేతిలోని ఈ కానుక. నేను ఒంటరిగానున్నప్పుడు ఎవరితోనో ఏదో వ్యక్తము చేయవలెననే ఈ కోరిక; నేను గుంపులోనున్నప్పుడు నా అంతరంగాన్ని వ్యక్తపరచుకోవలెననే కోరిక. ఎవరితో నేను వ్యక్తపరచుకోవాలి? ఈ జీవితో మాట్లాడడం, ఈ జీవికి ఇవ్వవలెనను నా కోరిక, ఈ జీవితో ఉండవలెనను కోరిక కేవలము మోసకరమైనదా? నేను నిజముగా ఒంటరివానిగా ఉన్నానా? జీవించేదంతా "నేనేనా?"

దేవునికివ్వవలెనను మానవుని కోరికను రిగ్ వేద చెప్పుచున్నది. కాని " ఈ నైవేద్యముతో ఎవరిని సన్మానించాలి?"(1) అని అడుగుచున్నది. పద్యరూపములో ఈ ప్రశ్న ఆత్మయొక్క ప్రతిధ్వనివలె మరల మరల చెప్పుచున్నది. ఈ బంగారు మొక్క(పిండము) ప్రతి జీవియొక్క ప్రభువుగా చెప్పుటద్వారా మానవుని ప్రశ్నకు రిగ్ వేద జవాబిచ్చుచున్నది. "కన్నురెప్ప కొట్టే మరియు శ్వాస తీసికొనే వాటన్నిటికి తన బలము చేత ఎల్లప్పుడు రాజుగా ఉండేవానికి... ఎవరిచేత భూమ్యాకాశములు వాటి స్థానములో నిలువబెట్టబడెనో, ఎవరిచేత సూర్యునికి స్థిరమైన ఆధారము ఇవ్వబడెనో..." ఈ రాజుకు అందరును విధేయులగుచున్నారు. ఈ జీవికే మనము అర్పణలు, నైవేద్యములు ఇస్తాము. ఈ జీవికే మనము వందనములు చెప్పుతాము మరియు మనము ఒంటరిగానున్నప్పుడు మాట్లాడుతాము.

"ఒకవేళ ఒక చెట్టు అడవిలో క్రిందపడినట్లయితే, దాని శబ్దమును వినడానికి ఎవ్వరునూ లేనట్లయితే కూడా అది శబ్దము చేస్తుందా?" అనే ప్రశ్నకు ఇది జవాబిస్తుంది. ఇది ఎంతోమందిని ఆకర్షించింది. ఈ ప్రశ్నలోగల ఏరు ప్రశ్నలలో ఒకటేమనగా, "నేను దానిని విననట్లయితే అది ఉన్నదా?" బహుశా, ఇది మనకు ఈ ప్రశ్నలోని అత్యంత ఆకర్షణీయమైన భాగముగా కనిపించవచ్చును. నాకు ఏదైనా విషయమును గూర్చి తెలియనియెడల, ఒకవేళ ఈ విషయము (ఈ సందర్భములో శబ్దము) నా జ్ఞాన దృష్టిలో మరియు మనసులో లేనియెడల, ఇది నిజమా? ఒక వ్యక్తికి ఇది నిజము కానియెడల ఆ వ్యక్తి దృష్టిలో దానికి ఉనికి లేదని కొందరు జవాబిచ్చెదరు. కాని ఇది ప్రశ్నను తప్పించుకోవడం అవుతుంది. ఈ ప్రశ్న ముఖ్యముగా ఒక సృష్టానికి ఇది తెలియకపోతే, ఇది నిజమా కాదా? అని అడుగుచున్నది. "నేను దేవుడనా?" అని ఈ ప్రశ్నలోని ఒక భాగము అడుగుచున్నది. ఇంకొక విధంగా చెప్పాలంటే, "నేను విన్నదానినిబట్టి, చూచిన దానినిబట్టి మరియు యోచించినదానిని బట్టి వాస్తవము(నిజమైనదేదో) నిర్ణయించబడుచున్నదా?" నేను ఆ చెట్టు పడడం విననట్లయితే, అది ఎట్లా నిజమౌతుంది? దీనిని విశదీకరించిన, ఆ చెట్టు పడడం ఎవ్వరూ వినని యెడల దాని సంగతి ఏమిటి? ఈ సందర్భములో ఇదే ప్రశ్నను బహుళరీతిలో అడుగుచున్నది: " ఆ చెట్టు పడినప్పుడు ఎవరును విననట్లయితే, దానిని వినడానికి ఎవరైనా ఉన్నారా?" వాస్తవము మరియు అనుభవము మానవుని చేత సృష్టించబడి మరియు నిర్ణయించబడినవా, లేక ఈ అనుభవము మరియు వాస్తవము వేరే ఇతర జీవి సృష్టముగా అంగీకరించబడి ఆనందించబడుచున్నవా? మనము దేవుడా లేక దేవుని సృష్టాలమా? ఈ

ప్రపంచము మనము అనుకొనే దానినిబట్టి లేక కలుగునే దానినిబట్టి నిర్ణయించబడుతుందా? లేక దేవునిచేత సృష్టింపబడి మానవునిచేత సరియైనదిగా లేక పొరబాటుగా చూడబడుచున్నదా? సరళమైనరీతిలో, దేవుడు ఎవరు అనే దానిచేత ఈ ప్రశ్నకు జవాబు నిర్ణయించబడుచున్నది. " నేను" అనే గొప్ప వ్యక్తి నీవైతే, నీవు వినినట్లయితే, ఆ చెట్టు శబ్దము చేయుదు. నీవు దేవుడవయితే, నీవు ఒంటరిగా ఉన్నట్లయితే... సరె, నీవు ఒంటరివాడవు. ఎవరితోనైననూ మాట్లాడుటకు ప్రయత్నించుట వలన ప్రయోజనములేదు. ఎవరితోనో మాట్లాడుట, ఇవ్వుట మరియు సహ్వానించుట అనే కోరిక కేవలము ఇష్టపూరితమైన యోచన. కాని సమస్త జీవరాశికి ప్రభువు అయినవారు ఇంకొకరు ఉన్నట్లయితే, అప్పుడు ఆ చెట్టు నిజమైనది. మరియు అది నిజమైన శబ్దము చేయును. ప్రభువు దానిని వినును. మరియు ఈ దేవుడు ఈ విశ్వానికి సృష్టికర్తయు, సమస్త జీవరాశికి పునాదియునైన గొప్ప "నేను" గా బయలు పరచబడియున్నాడు. ఈ ప్రశ్నలో స్వల్ప మార్పు చేసినయెడల ప్రశ్నలోని విషయాన్ని తేటతెల్లం చేయుటకు సహాయ పడును. దేవుడు శబ్దాన్ని చేసినట్లయితే మానవుడు వినడు. అయితే దేవుడు ఇంకనూ జీవించి యున్నాడా? ఈ ప్రశ్న చెట్టు ప్రశ్న వలెనున్నది. "నేను" అనే వ్యక్తి నీవైనట్లయితే , అప్పుడు నీ మనసు మరియు నీ సముఖములో సమస్తమును (అన్ని జీవులు) వాస్తవములుగానగుటకు వేచి యున్నవి. సృష్టిసంతతిని నీవు తెలిసికొనవలెనని అది వేచియున్నది. నీవు లేకపోతే వాటికి ఉనికి (జీవితము) లేదు. ఈ గొప్ప " నేను " ఉన్నట్లయితే, ఆయననుండియే ఈ ఉనికి (జీవితము) వస్తుంది మరియు అన్ని జీవులమీద ఆయన దృష్టిని ఉంచుతాడు(తెలిసికొంటాడు). సృష్టికర్తయైన మరియు విశ్వ నిర్వాహకుడునైన ఆ ప్రభువే సమస్త జీవులకు ఆధారముగా తన్నుతాను బయలు పరచుకొనును. ఒక మానవుడు ఒంటరిగా, అరణ్యములో తప్పిపోయిన స్థితిలోనుండి, తన అంతరంగములోనుండి అరచినప్పుడు, ఆ అరుపు వాస్తవమైనది మరియు నిజమైనది. దేవుడు ఆ ఆర్తధ్వనిని వింటాడు.

పాల్ ఎస్. రీడ్

(1) గుడాల్, డోమినిక్ హైందవశాస్త్రం కాలిఫోర్నియా ప్రెస్ యూనివర్సిటీ, బర్క్లీ, కాలిఫోర్నియా, 1996, ఋగ్ వేద, x,cxxi, p.15.